रेल भर्ती बोर्ड / RAILWAY RECRUITMENT BOARDS
सी ई एन - ०१/२०२५ - CEN - 01/2025
सहायक लोको पायलट की भर्ती/ Recruitment of Assistant Loco Pilot

# RRB ALP 2025 CBT 2

## Assistant Loco Pilot · CEN 01/2025 · CBT 2 · Mechanic Diesel Trade · Part B (Mechanic Diesel) · Question Paper

**Telugu**

Complete Paper · 75 Questions · Part B (Mechanic Diesel) Section · Official Answer Key

## About this Compilation

This booklet contains the complete question paper of the **RRB ALP 2025 CBT 2 (Mechanic Diesel)** examination in **Telugu** (**Part B (Mechanic Diesel)** section only), with the correct option marked as per the official answer key.

✓ Correct option (highlighted green)

**Not in this Telugu book: 28 Jul 2026, 2:30 PM - 5:00 PM.** Too few of its questions are saved in Telugu; it is in the English and Hindi books of this series.

### How to use

- Use the **Index** page to jump directly to any set (clickable).
- Questions appear section by section in the order of the paper, numbered 1 onward.
- Diagram and wide-table questions appear at full width at the end of their section.
- The correct answer is highlighted in green with a tick.

### More from QMaths

Check your marks, normalized score and zone-wise rank free at **rank.qmaths.in**. Master English vocabulary with the **Blackbook** app.




***Toppers' Choice, Blackbook of English Vocabulary, Now available in App format : DOWNLOAD NOW***

# Index — All Sets (click to open)

**Set 1** 28 Jul 2026
9:30 AM - 12:00 PM

**Q1** Part B (Mechanic Diesel)

భారతదేశంలో డీజిల్ వాహనాల నుండి వెలువడే హానికరమైన ఉద్గార వాయువులను నియంత్రించడానికి ప్రస్తుతం ఏ ఉద్గార ప్రమాణం అమలులో ఉంది?

A. భారత్ స్టేజ్ VII
B. భారత్ స్టేజ్ IV
C. భారత్ స్టేజ్ VI ✓
D. భారత్ స్టేజ్ III

**Q2** Part B (Mechanic Diesel)

క్వైట్ డీజిల్ టెక్నాలజీ(quiet diesel technology) సమర్థవంతంగా పనిచేయడానికి ఏ సెన్సార్ సహాయపడుతుంది?

A. ఎయిర్ ఇన్‌టేక్ ప్రెజర్ సెన్సార్
B. ఫ్యూయెల్ ఫిల్టర్ క్లాగ్ సెన్సార్
C. ఇంజిన్ ఆయిల్ టెంపరేచర్ సెన్సార్
D. క్రాంక్‌షాఫ్ట్ పొజిషన్ సెన్సార్ ✓

**Q3** Part B (Mechanic Diesel)

రొటేషనల్ మూవ్‌మెంట్(భ్రమణ కదలిక)ని ఉత్పత్తి చేయడానికి, ఇంజిన్‌లోని ఏ భాగం కనెక్టింగ్ రాడ్‌తో కలిసి సమన్వయంతో పనిచేయాలి?

A. ఫ్యూయల్ ఇంజెక్టర్
B. క్రాంక్‌షాఫ్ట్ ✓
C. సిలిండర్ హెడ్
D. ఆయిల్ ఫిల్టర్

**Q4** Part B (Mechanic Diesel)

సింగిల్ ఓవర్ హెడ్ క్యామ్‌షాఫ్ట్ డీజిల్ ఇంజిన్‌లో, ఇన్‌టేక్ మరియు బహిర్గతమయ్యే వాల్వ్స్ రెండింటి కోసం ఎన్ని క్యామ్‌షాఫ్ట్‌లు ఉపయోగించబడతాయి?

A. రెండు
B. ఒకటి ✓
C. నాలుగు
D. మూడు

**Q5** Part B (Mechanic Diesel)

ఏ ఆపరేషన్‌లో సింగిల్-యాక్టింగ్ సిలిండర్ అత్యధిక సామర్థ్యాన్ని అందించే అవకాశం ఉంది?

A. మెషీన్ నుండి ఫినిష్డ్ కాంపొనెంట్స్‌ని ఎజెక్ట్ చేయడం ✓
B. టూల్ హోల్డర్‌ను ఎక్స్‌టెండ్ మరియు రిట్రాక్ట్ చేయడం
C. హైడ్రాలిక్ ఫ్లూయిడ్ ప్రవాహాన్ని నియంత్రించడం
D. హెవీ గేటును ఓపెన్ మరియు క్లోజ్ చేయడం

**Q6** Part B (Mechanic Diesel)

ఒక మెకానిక్ డీజిల్ ఇంజిన్‌ను తనిఖీ చేసినప్పుడు, ఇంజిన్‌ను కొన్ని గంటల పాటు నడిపిన తర్వాత ఆయిల్ లెవెల్ ఇండికేటర్‌లో ఆయిల్ 'తక్కువ' (Low) మార్క్ వద్ద ఉన్నట్లు గమనించాడు. ఇంజిన్‌కు రక్షణ కల్పించడానికి అత్యంత సరైన ప్రొఫెషనల్ యాక్షన్(వృత్తిపరమైన చర్య) ఏమిటి?

A. సూచించిన విధంగా ఆయిల్ స్థాయి 'ఫుల్' మార్క్‌ను చేరుకునేంత వరకు ఆయిల్‌ను జోడించడం ✓
B. రీడింగ్‌ను నిర్ధారించుకోవడానికి ఆయిల్ కలపకుండా మళ్ళీ ఆయిల్‌ను తనిఖీ చేయడం
C. స్టిక్ 'ఫుల్' మార్క్‌ను దాటి ఓవర్‌ఫిల్ అయ్యేంత వరకు ఆయిల్‌ను జోడించడం
D. తదుపరి షెడ్యూల్డ్ మెయింటెనెన్స్ వచ్చేంత వరకు ఇంజిన్‌ను అలాగే నడపడం

**Q7** Part B (Mechanic Diesel)

డీజిల్ ఇంజిన్ల విషయంలో, ఉద్గార ప్రమాణాల(ఎమిషన్ స్టాండర్డ్స్) ప్రాథమిక లక్ష్యాన్ని క్రింది వాటిలో ఏది ఉత్తమంగా వివరిస్తుంది?

A. కాలుష్య స్థాయిలను తగ్గించడం ✓
B. పొగ ఉద్గారాలను పెంచడం
C. ఇంజిన్ పవర్ తగ్గించడం
D. ఇంధన వ్యర్థాలను పెంచడం

**Q8** Part B (Mechanic Diesel)

ఒక సాధారణ ఇంజిన్ అమరికలో టైమింగ్ బెల్ట్ లేదా టైమింగ్ చైన్ సాధారణంగా ఎక్కడ ఉంటుంది?

A. ఇంజిన్ పై భాగం
B. ఇంజిన్ దిగువ భాగం
C. ఇంజిన్ మధ్య భాగం
D. ఇంజిన్ ముందు భాగం ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q9** Part B (Mechanic Diesel)

ఈ క్రింది వాటిలో యంత్ర సామర్థ్యాన్ని ఉత్తమంగా నిర్వచించేది ఏది?

- A. అవుట్‌పుట్‌కు ఇన్‌పుట్ కు గల నిష్పత్తి ✓
- B. ఇన్‌పుట్ మరియు అవుట్‌పుట్ మధ్య భేదం
- C. ఇన్‌పుట్ కు అవుట్‌పుట్‌కు గల నిష్పత్తి
- D. ఇన్‌పుట్ మరియు అవుట్‌పుట్‌ల లబ్ధం

**Q10** Part B (Mechanic Diesel)

డీజిల్ ఇంజిన్ సిలిండర్ హెడ్స్‌లో ఏ రకమైన వాల్వ్‌లు ఎక్కువగా ఉపయోగించబడతాయి?

- A. నీడిల్ వాల్వ్(Needle valve)
- B. స్లీవ్ వాల్వ్(Sleeve valve)
- C. పాపెట్ వాల్వ్(Poppet valve) ✓
- D. రోటరీ వాల్వ్(Rotary valve)

**Q11** Part B (Mechanic Diesel)

ఇంజనీరింగ్ డ్రాయింగ్ లో, పిక్టోరియల్ /ఐసోమెట్రిక్ డ్రాయింగ్ కు గల మరొక పేరు ఏమిటి?

- A. ఆర్థోగ్రాఫిక్ డ్రాయింగ్
- B. సెక్షనల్ డ్రాయింగ్
- C. త్రిమితీయ డ్రాయింగ్ ✓
- D. డైమెన్షన్ డ్రాయింగ్

**Q12** Part B (Mechanic Diesel)

నిర్వహణ సమయంలో, వాతావరణ పీడనం తక్కువగా ఉన్నప్పుడు టర్బోచార్జర్ పాత్ర ఏమిటని ఒక సూపర్‌వైజర్ అడుగుతారు. అది ఇంజిన్‌కు ఏ విధంగా సహాయపడుతుంది?

- A. ఇది ఉత్పత్తి చేయబడిన ఇంజిన్ శబ్దాన్ని తగ్గిస్తుంది
- B. ఇది ఇంజిన్‌కు తగినంత గాలిని సరఫరా చేస్తుంది ✓
- C. ఇది ఇంజిన్‌కు అదనపు ఇంధనాన్ని సరఫరా చేస్తుంది
- D. ఇది ఇంజిన్‌కు కూలెంట్ ప్రవాహాన్ని నియంత్రిస్తుంది

**Q13** Part B (Mechanic Diesel)

పెరిగిన పీడనంతో పనిచేసే మరైన్ డీజిల్ ఇంజిన్‌కు కూలెంట్ సిస్టమ్ అమర్చబడింది. అది పనిచేస్తున్నప్పుడు, ఇంజిన్ కూలెంట్ ఉష్ణోగ్రత సాధారణ పరిమితుల కంటే పెరుగుతుంది. పెరిగిన సిస్టమ్ పీడనం కారణంగా కూలెంట్ యొక్క బాష్పీభవన స్థానం విషయంలో సంభవించే అత్యంత సంభవనీయమైన ప్రత్యక్ష పరిణామం ఏమిటి?

- A. అధిక పీడనంతో కూలెంట్ తక్కువ ఉష్ణోగ్రత వద్ద మరుగుతుంది.
- B. సిస్టమ్ పీడనంతో కూలెంట్ యొక్క బాష్పీభవన స్థానం తగ్గుతుంది.
- C. కూలెంట్ యొక్క బాష్పీభవన స్థానం అన్ని పీడనాల వద్ద మారకుండా అలాగే ఉంటుంది.
- D. సిస్టమ్ పీడనంతో పాటు కూలెంట్ యొక్క బాష్పీభవన స్థానం పెరుగుతుంది. ✓

**Q14** Part B (Mechanic Diesel)

రోజువారీ ఉపయోగంలో స్టీల్ రూల్ యొక్క యాక్యురసీ(యదార్థత)ని కాపాడుకోవడానికి ఏ పద్ధతి సహాయపడుతుంది?

- A. ప్రతి ఉపయోగం తర్వాత కడగడం
- B. నేలపై పడకుండా చూసుకోవడం ✓
- C. వేడిగా ఉన్న లోహ భాగాలను కొలవడం
- D. ఉపయోగించిన ప్రతి గంటకు ఆయిల్ పూయడం

**Q15** Part B (Mechanic Diesel)

ఈ క్రింది వాటిలో, డీజిల్ ఇంజిన్‌లో నాకింగ్ శబ్దం(knocking noise) రావడానికి సాధారణ కారణం ఏమిటి?

- A. తప్పు ఫ్యూయెల్ ఇంజెక్షన్ టైమింగ్ ✓
- B. మితిమీరిన ఇంజిన్ ఆయిల్
- C. అరిగిపోయిన పిస్టన్ రింగులు
- D. లూజ్ సిలిండర్ హెడ్ బోల్ట్‌లు

**Q16** Part B (Mechanic Diesel)

టెంపరేచర్-రెసిస్టెంట్ థ్రెడ్ సీలెంట్‌కి ఆటోమోటివ్ పరిసరాలలో థర్మల్ సైక్లింగ్ మరియు వైబ్రేషన్ రెండింటినీ నిరోధించడం ఎందుకు ముఖ్యం?

- A. కంపనం లేకుండా నిరంతర అధిక వేడిని తట్టుకోవడానికి
- B. ఉపయోగించిన తర్వాత భాగాలను సులభంగా తొలగించడానికి
- C. కోల్డ్ స్టార్ట్ పరిస్థితులలో వేగవంతమైన క్యూరింగ్‌ను నిర్ధారించడానికి
- D. రియల్-వరల్డ్ లీక్స్ మరియు సీల్ డీగ్రేడేషన్(క్షీణత)ను నివారించడానికి ✓

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q17** Part B (Mechanic Diesel)

ఒక బ్యాటరీలో, ఎలక్ట్రోలైట్ దేని కదలిక ద్వారా విద్యుత్తును కండక్ట్ చేస్తుంది(ప్రసరింపజేస్తుంది)?

A. స్వేచ్ఛా ఎలక్ట్రాన్లు మాత్రమే
B. తటస్థ పరమాణువులు మాత్రమే
C. అయాన్లు ✓
D. అయస్కాంత డొమైన్లు

**Q18** Part B (Mechanic Diesel)

వోల్టేజ్ రెగ్యులేటర్ అనేది కరెంట్‌ని దేనికి మార్చడం ద్వారా ఆల్టర్నేటర్ వోల్టేజ్‌ని నియంత్రిస్తుంది?

A. బ్యాటరీ
B. అమ్మీటర్
C. స్టేటర్
D. రోటర్ ✓

**Q19** Part B (Mechanic Diesel)

కంప్రెషన్ ఇగ్నిషన్ ఇంజన్లు ఏ రకమైన కంప్రెషన్ రేషియో వద్ద సమర్థవంతంగా పనిచేసే సామర్థ్యానికి ప్రసిద్ధి చెందాయి?

A. అధిక సంపీడన రేషియో ✓
B. అల్ప సంపీడన రేషియో
C. మధ్యస్థ సంపీడన రేషియో
D. చర సంపీడన రేషియో

**Q20** Part B (Mechanic Diesel)

డీజిల్ ఇంజిన్‌లలోని ప్రధాన బేరింగ్‌ల కోసం పదార్థాన్ని ఎంచుకునేటప్పుడు ఏ అంశం అత్యంత ముఖ్యమైనది?

A. సైక్లిక్ లోడ్లను తట్టుకునే సామర్థ్యం ✓
B. మంచి మెషినబిలిటీ (యంత్రసామర్థ్యం)
C. తక్కువ తయారీ ఖర్చు
D. అధిక ఉష్ణ వాహకత్వం

**Q21** Part B (Mechanic Diesel)

డీజిల్ ఇంజిన్‌లో తక్కువ శక్తి ఉత్పత్తికి ప్రత్యక్ష యాంత్రిక కారణం ఏమిటి?

A. పాడైన ఫ్యాన్ బెల్ట్
B. అరిగిపోయిన పిస్టన్ రింగులు ✓
C. సరిగా లేని కూలెంట్ స్థాయి
D. దోషం గల ఆల్టర్నేటర్

**Q22** Part B (Mechanic Diesel)

గ్రావిటీ ఫీడ్ సిస్టమ్‌లో, ట్యాంక్ నుండి ఇంజిన్‌కు ఫ్యూయల్ కదలడం ప్రారంభించడానికి ఏ చర్య కారణమవుతుంది?

A. ఫ్యూయల్ ట్యాంక్‌ను హీట్ చేయడం వల్ల ఫ్యూయల్ మూవ్‌మెంట్ ప్రారంభమవుతుంది
B. ఫ్యూయల్ కాక్‌ను విడుదల చేయడం వల్ల ఇంధనం కిందికి ప్రవహిస్తుంది ✓
C. పంప్‌ను యాక్టివేట్ చేయడం వల్ల ఫ్యూయల్ పైకి ప్రవహించడం ప్రారంభమవుతుంది
D. ఫ్యూయల్ లైన్‌పై ఒత్తిడి కలిగించడం వల్ల ఇంధనం ముందుకు నెట్టబడుతుంది

**Q23** Part B (Mechanic Diesel)

వర్క్‌షాప్‌లో విషపూరిత ధూళి కంటైనర్ నిండిపోతే ఏమి చేయాలి?

A. అదే కంటైనర్‌ను ఉపయోగించడం కొనసాగించడం
B. సీల్ చేసి, కంటైనర్‌ను వెంటనే భర్తీ చేయడం ✓
C. కంటైనర్‌లో ధూళిని సాధారణ వ్యర్థాలతో కలపడం
D. వీలుపడే వరకు కంటైనర్‌ను తెరిచి ఉంచడం

**Q24** Part B (Mechanic Diesel)

ఒక ఆల్టర్నేటర్ రోటర్ యొక్క ఫీల్డ్ వైండింగ్ యొక్క ప్రతి 'ఎండ్(end)'కు కనెక్ట్ చేయబడి ఉండే 'కాంపొనెంట్లు' ఏవి?

A. స్లిప్ రింగ్‌లు ✓
B. బేరింగ్‌లు
C. డయోడ్‌లు
D. ఐరన్ పోల్‌లు

**Q25** Part B (Mechanic Diesel)

కొలత కోసం వెర్నియర్ కాలిపర్లోని ఏ భాగం ప్రధాన స్కేల్ వెంబడి స్లైడ్ అవుతుంది?

A. లాక్ స్క్రూ
B. లోవర్ జా
C. డెప్త్ రాడ్
D. వెర్నియర్ స్కేల్ ✓

**Q26** Part B (Mechanic Diesel)

ఒక 'సౌర ఘటం' ఈ సూత్రంపై పనిచేస్తుంది:

A. తాపన ప్రభావం
B. ఫోటోవోల్టాయిక్ ప్రభావం ✓
C. విద్యుత్-రసాయన ప్రభావం
D. పీజోఎలక్ట్రిక్ ప్రభావం

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

**Q27** Part B (Mechanic Diesel)

ఎలక్ట్రోమాగ్నెటిక్ కప్లింగ్‌లో వోల్టేజ్‌ని తొలగించినప్పుడు ఆర్మేచర్ మరియు రోటర్‌కి ఏమి జరుగుతుంది?

- A. ప్రీ స్ట్రెస్‌డ్ స్ప్రింగ్ వాటిని వేరు చేస్తుంది ✓
- B. ఆర్మేచర్ కనెక్ట్ అయ్యే ఉంటుంది
- C. అయస్కాంత బలం వాటినిహోల్డ్ చేస్తుంది
- D. టార్క్ అప్లై చేయబడి ఉంటుంది

**Q28** Part B (Mechanic Diesel)

ఫిక్స్‌డ్-జామెట్రీ టర్బోచార్జర్‌తో కూడిన ఒక డీజిల్ వాహనంలో తక్కువ వేగాల వద్ద మందగించే త్వరణం(స్లగ్గిష్ యాక్సిలరేషన్) గురించి ఒక కస్టమర్ ఫిర్యాదు చేశాడు. ఈ సమస్యను వేరియబుల్ జామెట్రీ టర్బోచార్జర్ ఎలా పరిష్కరిస్తుంది?

- A. నిశ్చల స్థితిలో ఎగ్జాస్ట్ మానిఫోల్డ్ పీడనాన్ని తగ్గించడం ద్వారా
- B. తక్కువ వేగం వద్ద బూస్ట్‌ని సృష్టించడానికి టర్బైన్ జామెట్రీని మార్చడం ద్వారా ✓
- C. ఎగ్జాస్ట్ గ్యాస్ ఉష్ణోగ్రతను స్వయంచాలకంగా పెంచడం ద్వారా
- D. తక్కువ ఇంజిన్ వేగాల వద్ద ఇంధన సరఫరాను పెంచడం ద్వారా

**Q29** Part B (Mechanic Diesel)

డీజిల్ ఇంజన్‌లో క్రాంక్‌షాఫ్ట్‌కు సపోర్ట్ ఇవ్వడానికి సాధారణంగా ఏ రకమైన బేరింగ్‌లను ఉపయోగిస్తారు?

- A. రోలర్ బేరింగ్
- B. నీడిల్ బేరింగ్
- C. ప్లేన్ బేరింగ్ ✓
- D. బాల్ బేరింగ్

**Q30** Part B (Mechanic Diesel)

పిస్టన్ పిన్‌ల కోసం కార్బ్యురైజింగ్ ప్రక్రియ ద్వారా మిశ్రమ ఉక్కు (అలాయ్ స్టీల్స్)లో ప్రధానంగా ఏ ధర్మం బలపడుతుంది?

- A. ఉష్ణ వాహకత్వం (థర్మల్ కండక్టివిటీ)
- B. ఉపరితల కాఠిన్యం (సర్ఫేస్ హార్డ్‌నెస్) ✓
- C. తాంతవత (డక్టిలిటీ)
- D. లోహ క్షయ నిరోధకత (కొరోజన్ రెసిస్టెన్స్)

**Q31** Part B (Mechanic Diesel)

ఒక డీజిల్ ఇంజిన్ వర్క్‌షాప్, ఒక సిమ్యులేటెడ్ రన్ సమయంలో రేడియేటర్ కోర్‌లోకి ప్రవేశించే మరియు దాని నుండి బయటకు వెళ్లే నీటి ఉష్ణోగ్రతను కొలవడం ద్వారా రేడియేటర్‌ను పరీక్షిస్తుంది. రేడియేటర్ తన నిర్దేశిత పనిని సమర్థవంతంగా నిర్వహిస్తోందని ఏ అంశం అత్యుత్తమంగా నిర్ధారిస్తుంది?

- A. లోపలికి వచ్చే నీటి ఉష్ణోగ్రత, బయటకు వెళ్లే నీటి ఉష్ణోగ్రతతో సమానంగా ఉంటుంది.
- B. చెప్పుకోదగ్గ తేడా లేకుండా నీటి ఉష్ణోగ్రత స్వల్పంగా మారుతుంది
- C. లోపలికి వచ్చే నీరు, బయటకు వెళ్ళే నీటి కంటే గణనీయంగా వేడిగా ఉంటుంది. ✓
- D. బయటకు వచ్చే నీరు, లోపలికి వెళ్లే నీటి కంటే గణనీయంగా వేడిగా ఉంటుంది.

**Q32** Part B (Mechanic Diesel)

ఒక వాహనానికి రెండు ఆగ్జిల్స్(axles) ఉండి, ప్రతి ఆగ్జిల్ రెండు చక్రాలకు సపోర్ట్ చేస్తే, అది ఏ సాంకేతిక వర్గం కిందకు వస్తుంది?

- A. ఇది ఫోర్-వీలర్ వాహన రకంగా వర్గీకరించబడుతుంది ✓
- B. దీనిని త్రీ-వీలర్ వెహికల్ రకంగా పిలుస్తారు
- C. ఇది ఆరు చక్రాల వాహన రకంగా వర్గీకరించబడింది
- D. ఇది ద్విచక్ర వాహన రకంగా వర్గీకరించబడింది

**Q33** Part B (Mechanic Diesel)

ఒక శిక్షణా పరిస్థితిలో, ఫోర్స్‌డ్ ఫీడ్ సిస్టమ్‌లో సరైన క్రమం గురించి ఒక విద్యార్థిని అడిగారు. ట్యాంక్ నుండి దహన ఛాంబర్‌కి ఇంధన కదలికను ఉత్తమంగా ప్రతిబింబించే క్రమం ఏది?

- A. ట్యాంక్ నుండి నీటి విభాజకానికి, ఫిల్టర్ల ద్వారా, ఇంజెక్షన్ పంపునకు, ఆపై ఇంజెక్టర్లకు ఇంధనం వెళుతుంది ✓
- B. ఫిల్టర్లను బైపాస్ చేసి, ట్యాంక్ నుండి ఇంజెక్టర్లకు నేరుగా వెళ్ళి, ఆపై దహన ఛాంబర్‌కి ఇంధనం వెళుతుంది
- C. ఇంజెక్టర్ల నుండి నీటి విభాజకానికి, ఆపై ట్యాంక్‌కి, చివరకు దహన ఛాంబర్‌కి ఇంధనం ప్రయాణిస్తుంది
- D. ఇంజెక్షన్ పంప్ నుండి ఫిల్టర్లకు, తరువాత ట్యాంక్‌కి, చివరకు ఇంజెక్టర్లకు ఇంధనం వెళుతుంది

**Q34** Part B (Mechanic Diesel)

ఈ క్రింది వాటిలో, పరిమాణం మరియు దిశ రెండింటినీ కలిగి ఉండి, ఒక సదిశ రాశిగా పరిగణించబడేది ఏది?

- A. వేగము ✓
- B. దూరం
- C. వడి
- D. కాలం

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

**Q35** Part B (Mechanic Diesel)

ఈ క్రింది వాటిలో ద్రవ్యరాశి యొక్క ప్రమాణాలను వాటి సంబంధిత పద్ధతు(సిస్టమ్)లతో సరిగ్గా సరిపోల్చే ప్రకటన ఏది?

A. F.P.S పద్ధతి గ్రామును, C.G.S పద్ధతి పౌండ్‌ను, M.K.S పద్ధతి కిలోగ్రామును ఉపయోగిస్తుంది

B. F.P.S పద్ధతి కిలోగ్రామును, C.G.S పద్ధతి పౌండ్‌ను, M.K.S పద్ధతి గ్రామును ఉపయోగిస్తుంది

C. F.P.S పద్ధతి గ్రామును, C.G.S పద్ధతి కిలోగ్రామును, M.K.S పద్ధతి పౌండ్‌ను ఉపయోగిస్తుంది

D. F.P.S పద్ధతి పౌండ్‌ను, C.G.S పద్ధతి గ్రామును, M.K.S పద్ధతి కిలోగ్రామును ఉపయోగిస్తుంది ✓

**Q36** Part B (Mechanic Diesel)

ఇంజనీరింగ్ డ్రాయింగ్‌లలో సాధారణంగా సెంటర్ లైన్‌లని సూచించడానికి ఏ రకమైన లైన్ ఉపయోగించబడుతుంది?

A. చెయిన్ థిక్

B. డ్యాష్డ్ థిన్ లైన్

C. కంటిన్యుయస్ థిన్ లైన్

D. చెయిన్ థిన్ లైన్ ✓

**Q37** Part B (Mechanic Diesel)

ఒక ఆల్టర్నేటర్ స్టేటర్‌లో, సాధారణంగా తేలికపాటి స్టేటర్ యూనిట్లలో వైండింగ్‌లు ఎలా కనెక్ట్ చేయబడతాయి?

A. సమాంతరంగా కనెక్ట్ చేయబడతాయి(Parallel connected)

B. డెల్టా లాగా కనెక్ట్ చేయబడతాయి(Delta connected)

C. శ్రేణిలో కనెక్ట్ చేయబడతాయి(Series connected)

D. స్టార్‌లాగా కనెక్ట్ చేయబడతాయి(Star connected) ✓

**Q38** Part B (Mechanic Diesel)

డీజిల్ ఇంజిన్ కూలింగ్ సిస్టంలో కూలింగ్ ఫ్యాన్ రూపొందించిన విధంగా ఆపరేట్ చేయబడినప్పుడు ఏ ప్రక్రియ ప్రారంభించబడుతుంది?

A. దహన ఛాంబర్ లోకి ప్రవేశించే ముందు గాలి వడపోతకు గురవుతుంది.

B. రేడియేటర్ ఫిన్స్, కూలింగ్ ఇంజిన్ కూలెంట్ ద్వారా గాలి గ్రహించబడుతుంది ✓

C. ఆల్టర్నేటర్ సర్క్యూట్ ద్వారా విద్యుత్ ప్రవాహం పెరుగుతుంది

D. ఇంజెక్టర్ పంప్ ద్వారా ఇంధనం వేగంగా సర్క్యులేట్ అవుతుంది

**Q39** Part B (Mechanic Diesel)

హైడ్రాలిక్స్ రంగంలో ఎక్స్‌టర్నల్ గేర్ పంప్ సాధారణంగా ఏ అప్లికేషన్‌లో ఉపయోగించబడుతుంది?

A. న్యూమాటిక్ వ్యవస్థలలో గాలిని బదిలీ చేయడం

B. ఇంజిన్లలోని బేరింగ్‌లకు లూబ్రికేషన్ చేయడం

C. ఇంజెక్టర్లలో ఇంధనాన్ని కంప్రెస్ చేయడం

D. హైడ్రాలిక్ సిస్టమ్‌లకి ఆయిల్ సప్లై చేయడం ✓

**Q40** Part B (Mechanic Diesel)

క్రాస్-కట్ చిసెల్ బాడీ మరియు ఎడ్జ్ (అంచు)ల నిర్మాణానికి సాధారణంగా ఏ పదార్థాల కలయికను ఉపయోగిస్తారు?

A. మృదువైన ఉక్కుతో తయారు చేసిన బాడీ, దృఢమైన ఉక్కుతో తయారు చేసిన అంచు ✓

B. దృఢమైన ఉక్కుతో తయారు చేసిన బాడీ మరియు మృదువైన ఉక్కుతో తయారు చేసిన అంచు

C. బాడీ మరియు అంచులు రెండూ బ్రాస్ తో చేసినవి

D. బాడీ మరియు అంచులు రెండూ మృదువైన ఉక్కుతో చేసినవి

**Q41** Part B (Mechanic Diesel)

ఒక ట్రాన్స్‌ఫార్మర్‌లో, ప్రైమరీ కండిషన్స్ స్థిరంగా ఉన్నప్పుడు, సెకండరీ వైండింగ్‌లోని చుట్ల(టర్న్స్) సంఖ్యను పెంచడం వల్ల సెకండరీ వోల్టేజ్ ఏమవుతుంది?

A. పెరుగుతుంది ✓

B. సున్నా అవుతుంది

C. తగ్గుతుంది

D. మారదు

**Q42** Part B (Mechanic Diesel)

ప్యారలల్(సమాంతర) కనెక్షన్‌లో, ఒకేలాంటి రెండు నోడ్‌ల అంతటా అనుసంధానించబడిన అన్ని బ్రాంచ్‌లు ________ కలిగి ఉంటాయి.

A. సమాన వోల్టేజ్ ✓

B. సమాన పవర్ ప్రసరణ

C. వేర్వేరు విద్యుత్ప్రవాహాలు మాత్రమే

D. శూన్య నిరోధకత(రెసిస్టెన్స్)

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

**Q43** Part B (Mechanic Diesel)

చాలా కాలం పాటు నిర్వహణ లేకుండా ఉండటం వలన ఇంజిన్‌లోని కొన్ని భాగాలపై తుప్పు పట్టిన ఆనవాళ్లు కనిపిస్తున్నాయని ఒక డీజిల్ మెకానిక్ గమనించాడు. తుప్పును తగ్గించడంలో లూబ్రికేటింగ్ ఆయిల్ పాత్రను పరిగణనలోకి తీసుకుంటే, ఈ పరిస్థితిని నివారించడంలో దాని ఏ విధి అత్యంత ముఖ్యమైనది?

A. ఇంజిన్ భాగాలలో ఉష్ణ బదిలీని సులభతరం చేయడం

B. లోహ ఉపరితలాలపై రక్షణాత్మక అవరోధాన్ని ఏర్పరచడం ✓

C. కదిలే భాగాల మధ్య యాంత్రిక ఘర్షణను తగ్గించడం

D. దహన సమయంలో ఉత్పత్తి అయ్యే న్యూట్రలైజింగ్ ఆమ్లాలు

**Q44** Part B (Mechanic Diesel)

డీజిల్ ఇంజిన్ తయారీదారు, ఇంజిన్ యొక్క ఆపరేటింగ్ ఉష్ణోగ్రతతో సంబంధం లేకుండా, దాని గుండా కూలెంట్ వేగంగా మరియు స్థిరంగా ప్రవహించేలా చూసుకోవాలి. ఈ అవసరాన్ని తీర్చడానికి ఏ కూలింగ్ సిస్టమ్ డిజైన్‌ను ఎంచుకోవాలి?

A. వాటర్ కూలింగ్ సిస్టమ్ వేగవంతమైన మరియు స్థిరమైన కూలెంట్ ప్రవాహాన్ని అందిస్తుంది

B. పంప్ సర్క్యులేషన్ సిస్టమ్ వేగవంతమైన మరియు స్థిరమైన కూలెంట్ ప్రవాహాన్ని అందిస్తుంది ✓

C. థర్మోసైఫన్ సిస్టమ్ వేగవంతమైన మరియు స్థిరమైన కూలెంట్ ప్రవాహాన్ని అందిస్తుంది

D. ఎయిర్ కూలింగ్ సిస్టమ్ వేగవంతమైన మరియు స్థిరమైన కూలెంట్ ప్రవాహాన్ని అందిస్తుంది

**Q45** Part B (Mechanic Diesel)

ఒక డీజిల్ మెకానిక్, ఇంజిన్ రకాలను పోల్చి, ప్రతి సిలిండర్లో వేర్వేరు కనెక్టింగ్ రాడ్లకు జతచేయబడిన రెండు పిస్టన్లను కలిగి ఉన్నదని తెలుసుకున్నాడు. ఈ ఇంజిన్ రకానికి సంబంధించి ఏ కార్యాచరణ ప్రయోజనం ఎక్కువగా ఉంటుంది?

A. మొత్తం మీద ఇంధన వినియోగాన్ని తగ్గించడం ఈ ఇంజిన్ రకానికి ఎక్కువగా సంబంధం కలిగి ఉంటుంది.

B. అధిక శక్తి మరియు బరువు నిష్పత్తిని సాధించడం ఈ ఇంజిన్ రకానికి ఎక్కువగా సంబంధం కలిగి ఉంటుంది. ✓

C. ఇంజిన్ నిర్వహణ పనులను సులభతరం చేయడం అనేది ఈ ఇంజిన్ రకానికి ఎక్కువగా సంబంధం కలిగి ఉంటుంది

D. ఇంజిన్ శీతలీకరణ సామర్థ్యాన్ని మెరుగుపరచడం అనేది ఈ ఇంజిన్ రకానికి ఎక్కువగా సంబంధం కలిగి ఉంటుంది.

**Q46** Part B (Mechanic Diesel)

ఇంధన ఆవిరులను తాత్కాలికంగా నిల్వ చేయడానికి, బాష్పీభవన ఉద్గార నియంత్రణ వ్యవస్థలలో సాధారణంగా ఉపయోగించబడే పరికరం ఏది?

A. ఆయిల్ ను వేరుచేసే బాల్ వాల్వ్

B. రేడియేటర్ కొనసాగింపు ట్యాంక్

C. ఆక్టివేట్ చేయబడిన చార్‌కోల్ క్యానిస్టర్ ✓

D. ఎయిర్ ఫిల్టర్ కేస్ హౌసింగ్

**Q47** Part B (Mechanic Diesel)

ఒక వాణిజ్య వాహన తయారీ సంస్థ, తరచుగా ఆగుతూ-సాగే (Stop-and-go) అర్బన్ ట్రాఫిక్ కోసం ఒక కొత్త సిటీ బస్సును డిజైన్ చేయాలని ప్లాన్ చేస్తున్నాడు. కార్యాచరణ అవసరాలను పరిగణనలోకి తీసుకుంటే, ప్రయాణీకులు సులభంగా బస్సు ఎక్కడానికి, లోపలి స్థలాన్ని గరిష్ఠంగా పెంచడానికి, మరియు మెరుగైన ట్రాక్షన్ కోసం వెనుక చక్రాల (రియర్-డ్రివెన్) యాక్సిల్స్‌కు మద్దతు ఇవ్వడానికి ఏ ఇంజన్ లేఅవుట్ అత్యంత సమర్థవంతంగా ఉపయోగపడుతుంది?

A. బస్సు డిజైన్ కోసం రియర్ లాంగిట్యూడినల్ ఇంజన్ లేఅవుట్‌ను ఎంచుకోవడం

B. బస్సు డిజైన్ కోసం ఫ్రంట్ ట్రాన్స్‌వర్స్ ఇంజన్ లేఅవుట్‌ను ఎంచుకోవడం

C. బస్సు డిజైన్ కోసం ఫ్రంట్ లాంగిట్యూడినల్ ఇంజన్ లేఅవుట్‌ను ఎంచుకోవడం

D. బస్సు డిజైన్ కోసం రియర్ ట్రాన్స్‌వర్స్ ఇంజన్ లేఅవుట్‌ను ఎంచుకోవడం ✓

**Q48** Part B (Mechanic Diesel)

ఒక మైక్రోమీటర్‌లో సర్దుబాటు లక్షణం యొక్క ప్రధాన విధి ఏమిటి?

A. యదార్థత కోసం జీరో రీడింగ్ సెట్ చేయడం ✓

B. ఉపయోగించే స్కేల్ రకాన్ని మార్చడం

C. పునరావృత రీడింగ్‌ల కోసం స్పిండిల్‌ను లాక్ చేయడం

D. కొలత పరిధిని పెంచడం

**Q49** Part B (Mechanic Diesel)

పట్టణ పరిసరాలలో డీజిల్ ఇంజిన్ల నుండి వెలువడే పార్టిక్యులేట్(కణ రూప ద్రవ్యం)లను ముఖ్యంగా హానికరంగా మార్చే ధర్మం ఏది?

A. సూర్యరశ్మికి గురైనప్పుడు పార్టిక్యులేట్‌లు తటస్థీకరించబడతాయి

B. పార్టిక్యులేట్‌లు భూమి ఉపరితలాలపై త్వరగా స్థిరపడతాయి

C. పార్టిక్యులేట్‌లు చాలా కాలం పాటు గాలిలో వేలాడుతూ ఉంటాయి ✓

D. పార్టిక్యులేట్‌లు నగరాల సమీపంలోని నీటిలో వేగంగా కరిగిపోతాయి

Blackbook Vocabulary — Now in the App! ▸ Download Now on Google Play

**Q50** Part B (Mechanic Diesel)

కింది వాటిలో వర్క్‌షాప్ వాతావరణంలో ప్రమాదవశాత్తు ఇంధనం చిందితే, అత్యంత సురక్షితమైన విధానం ఏది?

A. చిందిన దానిని పూర్తిగా పట్టించుకోకుండా వదిలేసి, షిఫ్ట్ చివరిలో మాత్రమే దానిని సరిచేయడం

B. ఇంధనం వెంటనే పలుచన అయ్యేలా, చిందిన ప్రదేశంపై నేరుగా నీటిని పోయడం

C. చిందిన ఇంధనాన్ని పూర్తిగా విస్మరించి, యథావిధిగా మీ పనిని కొనసాగించడం

D. ఆమోదించబడిన శోషకాలను ఉపయోగించి చిందిన ప్రదేశాన్ని శుభ్రం చేసి, మార్గదర్శకాల ప్రకారం దానిని పారవేయడం ✓

**Q51** Part B (Mechanic Diesel)

ఇన్‌స్టాలేషన్ సమయంలో కామ్‌షాఫ్ట్ వంగిపోకుండా చూసుకోవడానికి ఒక ఆటోమోటివ్ టెక్నీషియన్‌కు డయల్ ఇండికేటర్ ఏ విధంగా సహాయపడుతుంది?

A. కామ్‌షాఫ్ట్‌ను రొటేట్ చేస్తున్నప్పుడు దాని స్ట్రెయిట్‌నెస్‌ను కొలిచి, ఏవైనా డీవియేషన్‌లు ఉంటే గుర్తించడం ద్వారా ✓

B. ఫైనల్ టైటెనింగ్ తర్వాత కామ్‌షాఫ్ట్ నిర్దేశిత టార్క్ విలువను చేరుకుందో లేదో వెరిఫై చేయడం ద్వారా

C. ఇన్‌స్టాలేషన్‌కు ముందు కామ్‌షాఫ్ట్ జర్నల్స్ సరిగ్గా లూబ్రికేట్ చేయబడ్డాయో లేదో నిర్ధారించడం ద్వారా

D. కామ్‌షాఫ్ట్ లోబ్ బేస్ సర్కిల్ డయామీటర్ ను పూర్తిగా ఒకే స్థిరమైన స్థితిలో కొలవడం ద్వారా

**Q52** Part B (Mechanic Diesel)

నిశ్శబ్ద డీజిల్ ఇంజిన్ల అమలును ఏ సమస్య క్లిష్టతరం చేస్తుంది?

A. ఇంజెక్షన్ సమయం యొక్క కచ్చితమైన నియంత్రణ ✓

B. సరళమైన ఇంధన లైన్లను ఉపయోగించడం

C. పెద్ద ఇంజెక్టర్లను రూపకల్పన చేయడం

D. తక్కువ ఇంజెక్షన్ పీడనం వద్ద పనిచేయడం

**Q53** Part B (Mechanic Diesel)

డీజిల్ ఇంజిన్‌ను విడదీసేటప్పుడు, తిరిగి సరిగ్గా అమర్చడానికి వీలుగా భాగాలపై గుర్తులు పెట్టడానికి క్రింది వాటిలో ఏ టూల్ అత్యంత అనుకూలమైనది?

A. ఒక బ్యారెట్ ఫైల్.

B. అడ్జస్టబుల్ రెంచ్.

C. ఒక మెటల్ బ్రష్.

D. ఒక సెంటర్ పంచ్. ✓

**Q54** Part B (Mechanic Diesel)

'హై-స్పీడ్ అప్లికేషన్'లలో 'కంప్రెషన్ ఇగ్నిషన్ ఇంజిన్'లకు ఎందుకు ప్రాధాన్యత **ఇవ్వబడదు**?

A. ఒక కాంప్లెక్స్ ఇగ్నిషన్ సిస్టమ్ అవసరం అవుతుంది

B. స్పీడ్‌ను తగ్గించే స్మూత్ ఆపరేషన్

C. హెవీయర్ కాంపొనెంట్‌ల మాగ్జిమమ్ స్పీడ్ తగ్గుతాయి ✓

D. హై-స్పీడ్‌తో టార్క్ ఉత్పత్తి చేయబడదు

**Q55** Part B (Mechanic Diesel)

ఆటోమేటిక్ షట్‌డౌన్ సిస్టమ్‌తో ఫిట్ చేయబడిన ఒక పారిశ్రామిక డీజిల్ ఇంజిన్ అతిగా వేడెక్కడం(ఓవర్‌హీట్ అవడం) ప్రారంభమవుతుంది. ఇంజిన్‌ను వేగంగా మరియు సురక్షితంగా ఆపడానికి, ఈ సిస్టమ్ సాధారణంగా ఏ స్టాపింగ్ మెథడ్(నిలుపుదల పద్ధతి)ని ప్రారంభిస్తుంది?

A. షట్‌ఆఫ్ ఫ్లాప్‌ను ఉపయోగించి గాలి ప్రవేశాన్ని నిరోధించడం

B. సోలేనాయిడ్ వాల్వ్ యాక్షన్ ద్వారా ఇంధన సరఫరాను కట్ చేయడం(ఆపివేయడం) ✓

C. డికంప్రెషన్ లివర్‌ను స్వయంచాలకంగా ఎంగేజ్ చేయడం

D. స్టార్టర్ మోటార్ సర్క్యూట్‌ను పూర్తిగా డిస్‌కనెక్ట్ చేయడం

**Q56** Part B (Mechanic Diesel)

థ్రెడింగ్ టూల్స్ సందర్భంలో, డై స్టాక్ (die stock) యొక్క ప్రధాన విధిని సరిగ్గా వివరించే ప్రకటన ఏది?

A. ఇది రాడ్‌లు లేదా పైపులపై బాహ్య థ్రెడ్‌లను కట్ చేయడానికి డైని సురక్షితంగా పట్టి ఉంచుతుంది ✓

B. ఇది థ్రెడింగ్ ఆపరేషన్ల సమయంలో థ్రెడ్‌ల వ్యాసాన్ని కొలుస్తుంది

C. ఇది డైస్ యొక్క కట్టింగ్ అంచులను పదునుపెడుతుంది

D. ఇది కొత్తగా కత్తిరించిన థ్రెడ్‌ల నుండి వ్యర్థాలను శుభ్రపరుస్తుంది

**Q57** Part B (Mechanic Diesel)

ఒకవేళ డ్రిల్లింగ్ చేయడానికి ముందు సెంటర్ పంచ్‌కు బదులుగా ఫ్లాట్ చిసెల్‌ను ఉపయోగించినట్లైతే, ఎలాంటి సమస్య తలెత్తవచ్చు?

A. డ్రిల్ పెద్ద రంధ్రం చేస్తుంది

B. డ్రిల్ బిట్ స్పాట్ నుండి జారిపోవచ్చు ✓

C. డ్రిల్ వేగంగా కట్ చేస్తుంది

D. వర్క్‌పీస్ మృదువుగా మారుతుంది

Blackbook Vocabulary — Now in the App! ► Download Now on Google Play

generated by rank.qmaths.in

**Q58** Part B (Mechanic Diesel)

డీజిల్ ఇంజిన్‌లో ఎక్కువ మొత్తంలో ఆయిల్ వినియోగం జరగడంతో పాటు ఎగ్జాస్ట్ నుండి చిక్కని నీలం రంగు పొగ రావడం అనేది క్రింది వాటిలో దేనిని సూచిస్తుంది?

- A. పిస్టన్ రింగులు అరిగిపోవడం ✓
- B. కూలెంట్ స్థాయి తక్కువగా ఉండటం
- C. గడ్జియన్ పిన్‌లు అరిగిపోవడం
- D. సంప్‌లో ఆయిల్ స్థాయి ఎక్కువగా ఉండటం

**Q59** Part B (Mechanic Diesel)

సరైన భద్రతా విధానాలు అనుసరించినప్పుడు, సంపీడన గాలిని అనేక వర్క్‌షాప్ పనులకు ఉపయోగించవచ్చు. ఈ క్రింది వాటిలో సంపీడన గాలితో ఎప్పటికీ చేయకూడనిది ఏది ?

- A. న్యూమాటిక్ సాధనాలను ఉపయోగించడం
- B. మెషీన్ ఉపరితలాలని శుభ్రం చేయడం
- C. దుస్తుల నుండి ధూళిని తొలగించడం ✓
- D. వాహన టైర్లను ఇన్‌ఫ్లేట్ చేయడం

**Q60** Part B (Mechanic Diesel)

స్టార్టర్ మోటార్‌ను ఆపరేట్ చేయడానికి బ్యాటరీ మరీ బలహీనం(వీక్)గా ఉన్నప్పుడు, తగిన మాన్యువల్-ట్రాన్స్‌మిషన్ వెహికిల్‌లో ఉపయోగించగల 'స్టార్టింగ్ మెథడ్' ఏది?

- A. రిమోట్ స్విచ్‌తో వెహికిల్‌ని స్టార్ట్ చేయడం
- B. స్టార్టర్ మోటార్‌తో వెహికిల్‌ని స్టార్ట్ చేయడం
- C. వెహికిల్‌ని పుష్-స్టార్టింగ్‌తో స్టార్ట్ చేయడం ✓
- D. ఇగ్నీషన్ స్విచ్‌తో వెహికిల్‌ని స్టార్ట్ చేయడం

**Q61** Part B (Mechanic Diesel)

ఒక సాంకేతిక నిపుణుడు, కొన్ని గంటల పాటు డీజిల్ ఇంజిన్ నడిచిన తర్వాత, వాహనం యొక్క ఎగ్జాస్ట్ శబ్దం తీవ్రంగా మారినట్లు మరియు టైల్ పైపు వద్ద ఘాటైన వాసన వస్తున్నట్లు గమనించాడు. ఈ పరిస్థితిలో మఫ్లర్ పనితీరు దెబ్బతినడానికి అత్యంత సంభవనీయమైన కారణం ఏమిటి?

- A. ఇంజిన్ బ్రేకింగ్ కోసం ఎగ్జాస్ట్ బ్యాక్ ప్రెజర్‌ను నియంత్రించడం
- B. ఎగ్జాస్ట్ వాయువులను మార్చి, కాలుష్య కారకాలను తటస్థీకరించడం
- C. ఎగ్జాస్ట్ వాయువులను మళ్లించి, ప్రవాహాన్ని మాత్రమే నియంత్రించడం
- D. వెలువడే ముందు ఎగ్జాస్ట్ శబ్దాన్ని తగ్గించి, వాయువులను చల్లబరచడం ✓

**Q62** Part B (Mechanic Diesel)

థ్రెడ్ సీలింగ్‌లో లూబ్రికేటింగ్ కాంపౌండ్ ఉపయోగించడం వల్ల కలిగే ఒక ముఖ్య ప్రయోజనం :

- A. థ్రెడ్ల గల్లింగ్ మరియు సీజింగ్‌లను నిరోధిస్తుంది ✓
- B. థ్రెడ్ సామర్థ్యాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుంది
- C. ఉనికిలో ఉన్న కలుషితాలకు ద్రావణిగా పనిచేస్తుంది
- D. ఉపయోగించిన సీలాంట్ యొక్క క్యూరింగ్ త్వరితం చేస్తుంది

**Q63** Part B (Mechanic Diesel)

బ్యాచ్ ప్రొడక్షన్ టాస్క్ సమయంలో, ఆపరేటర్ వివిధ పరిమాణాల వర్క్‌పీస్‌ల మధ్య త్వరగా మారవలసి ఉంటుంది. హోల్డింగ్ సెక్యూరిటీకి భంగం కలగకుండా సామర్థ్యం(ఎఫిషియెన్సీ)ని మెరుగుపరిచే డ్రిల్ వైస్ ఫీచర్ ఏది?

- A. ప్రతి వర్క్‌పీస్ మార్పు కొరకు వైస్ జాలను మ్యాన్యువల్‌గా అన్‌స్క్రూయింగ్ చేయడం
- B. జా అడ్జస్ట్‌మెంట్ సామర్థ్యం లేని స్థిర జాలు
- C. అడ్జస్టబుల్ జా ఇన్‌సెర్ట్‌లతో కూడిన క్విక్-రిలీజ్ మెకానిజం ✓
- D. ఉపయోగించబడుతున్న స్టాండర్డ్ వైస్ జాలకు ఎలాస్టిక్ బ్యాండ్‌లను జోడించడం

**Q64** Part B (Mechanic Diesel)

వర్క్‌షాప్ భద్రతకు కాంట్రాస్ట్ మార్కింగ్ ఏ విధంగా దోహదం చేస్తుంది?

- A. మిస్‌కట్స్ జరిగే అవకాశాన్ని తగ్గిస్తుంది ✓
- B. కటింగ్ వేగాన్ని పెంచుతుంది
- C. ఆయిల్ ఒలికిపోవడాన్ని పెంచుతుంది
- D. లైటింగ్ అవసరాలను తగ్గిస్తుంది

**Q65** Part B (Mechanic Diesel)

గట్టి లోహపు వర్క్‌పీస్‌లో ఖచ్చితమైన రంధ్రాలు చేయడానికి డ్రిల్ బిట్ ఎంచుకునేటప్పుడు, యదార్థత మరియు సాధనాల జీవితకాలాన్ని నిర్ధారించడానికి ఏ లక్షణానికి ప్రాధాన్యత ఇవ్వాలి?

- A. డ్రిల్ బిట్లకు తగిన పాయింట్ యాంగిల్స్ అవసరం మరియు అవి HSS లేదా కార్బైడ్ అయి ఉండాలి. ✓
- B. డ్రిల్ బిట్ కార్బన్ స్టీల్ తో తయారు చేయబడి, చదునైన కొనను కలిగి ఉండాలి.
- C. డ్రిల్ బిట్ డెకోరేటివ్ కోటింగ్ మరియు షార్ట్ ఓవరాల్ పొడవు ఉండాలి
- D. డ్రిల్లింగ్ బిట్ పొడవైన ఫ్లూట్ పొడవు కలిగి ఉండాలి మరియు కోటింగ్ ఉండకూడదు.

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

**Q66** Part B (Mechanic Diesel)

డీజిల్ ఇంజిన్‌లలో ఏ బేరింగ్ అప్లికేషన్లు కాంస్య(బ్రాంజ్) మెటీరియల్‌లని ఉపయోగిస్తాయి?

A. కనెక్టింగ్ రాడ్ బేరింగ్‌లు(Connecting rod bearings)

B. మెయిన్ బేరింగ్‌లు(Main bearings)

C. బుషింగ్‌లు(Bushings) ✓

D. క్యామ్‌షాఫ్ట్ బేరింగ్‌లు(Camshaft bearings)

**Q67** Part B (Mechanic Diesel)

థర్డ్ యాంగిల్ ప్రొజెక్షన్‌లో, ఒక వస్తువు యొక్క ఎలివేషన్ ఏ తలం(ప్లేన్)పై ప్రొజెక్ట్ చేయబడుతుంది?

A. వర్టికల్ ప్లేన్ ✓

B. హారిజాంటల్ ప్లేన్

C. ఇన్‌క్లైన్డ్ ప్లేన్

D. ఆగ్జిలరీ ప్లేన్

**Q68** Part B (Mechanic Diesel)

డీజిల్ ఇంజిన్‌లో గాలి మరియు బహిర్గత ప్రవాహాన్ని నిర్వహించడానికి ఇంజిన్ వాల్వ్ లతో నేరుగా ఏ కాంపొనెంట్ పనిచేస్తుంది?

A. క్రాంక్‌షాఫ్ట్

B. క్యామ్‌షాఫ్ట్ ✓

C. ఫ్లైవీల్

D. ఫ్యూయల్ ఇంజెక్టర్

**Q69** Part B (Mechanic Diesel)

ఒక డీజిల్ ఇంజిన్‌లో పుష్ రాడ్ ద్వారా నెట్టబడినప్పుడు, ఇంజిన్ వాల్వ్‌ను తెరవడానికి ఒక లీవర్‌గా పనిచేయు మెకానిజం ఏది?

A. రాకర్ ఆర్మ్ మెకానిజం(Rocker arm mechanism) ✓

B. ట్యాపెట్ మెకానిజం(Tappet mechanism)

C. కామ్‌షాఫ్ట్ మెకానిజం(Camshaft mechanism)

D. పుష్ రాడ్ మెకానిజం(Push rod mechanism)

**Q70** Part B (Mechanic Diesel)

ఇంజిన్ పరీక్షలో, మారుతున్న ఇంజిన్ వేగాల వద్ద ఫీడ్ పంప్ ఫిల్టర్‌లకు అస్థిరమైన పరిమాణంలో ఇంధనాన్ని సప్లై చేస్తున్నట్లు తేలింది. ఫీడ్ పంప్ యొక్క డిజైన్ మరియు ఫంక్షన్‌ను పరిగణనలోకి తీసుకుంటే, ఈ ప్రవర్తనకు అత్యంత సంభవనీయమైన వివరణ(కారణం) ఏమిటి?

A. క్లాగ్డ్ ఫ్యూయల్ ఫిల్టర్ సిస్టమ్ వల్ల సిస్టమ్‌లో ఫ్లక్చుయేటింగ్ ప్రెషర్ ఏర్పడటం

B. ఫ్యూయల్ ట్యాంక్‌లోకి గాలి ప్రవేశించడం వల్ల ఇర్రెగ్యులర్ ఫ్యూయల్ సప్లై ప్యాటర్న్స్ ఏర్పడటం

C. ఇంజిన్ ఉష్ణోగ్రతతో పాటు ఇంజెక్టర్ ఓపెనింగ్ ప్రెజర్ మారడం.

D. ఇంజిన్ వేగంలో మార్పులకు అనుగుణంగా క్యామ్‌షాఫ్ట్-ఆధారిత ఫీడ్ పంప్ యొక్క డెలివరీ మారడం. ✓

**Q71** Part B (Mechanic Diesel)

స్ప్లాష్ లూబ్రికేషన్ సిస్టమ్‌లో సాధారణంగా ఆయిల్ స్ప్లాష్ ను ఏ భాగం ప్రారంభిస్తుంది?

A. ఇన్‌టేక్ వాల్వ్

B. భ్రమించే క్రాంక్‌షాఫ్ట్ ✓

C. కంపించే సిలిండర్ హెడ్

D. కంపించే క్రాంకేస్

**Q72** Part B (Mechanic Diesel)

ఒక నిజ జీవిత దృష్టాంతంలో, ఒక మెకానిక్ అనేక సంభావ్య కారణాలతో కూడిన నిరంతర అధిక 'ఇంజిన్ ఆయిల్ పీడనంను క్రమపద్ధతిలో ఎలా నిర్ధారించి, పరిష్కరించాల్సి ఉంటుంది?

A. ఎగ్జాస్ట్ మానిఫోల్డ్‌ను శుభ్రం చేసి, ఎయిర్ ఫిల్టర్‌ను మార్చి, సిలిండర్ హెడ్ బోల్ట్‌లను బిగించడం

B. ఇంధన మిశ్రమాన్ని సర్దుబాటు చేసి, బ్యాటరీ టెర్మినల్స్‌ను తనిఖీ చేసి, స్పార్క్ ప్లగ్‌లను శుభ్రం చేయడం

C. ఆయిల్ స్నిగ్ధత తనిఖీ చేసి, రిలీఫ్ వాల్వ్‌ను పరిశీలించి, ఆయిల్ ఫిల్టర్‌ను శుభ్రం చేసి, ఆయిల్ పంప్ పనితీరు(ఆపరేషన్)ను సరిచూడడం ✓

D. కూలెంట్‌ను మార్చి, రేడియేటర్‌ను పరిశీలించి, ఐడిల్ స్పీడ్‌ను సర్దుబాటు చేయడం

**Q73** Part B (Mechanic Diesel)

ఇంజిన్‌ని స్టార్ట్ కానివ్వకుండా చేస్తూ, ఇగ్నీషన్ మరియు స్టార్టర్ సర్క్యూట్‌లకి ఏ ఎలక్ట్రికల్ కాంపోనెంట్ ఫాల్ట్ అనేది పూర్తిగా పవర్ సప్లయి అంతరాయం కలిగించగలదు?

A. ఫ్యూయెల్ సిస్టంలో ఎయిర్ లాక్

B. మెయిన్ ఫ్యూజ్ కాలిపోవడం(బ్లో ఆఫ్ అవడం) ✓

C. స్టార్టర్‌లో లోపాభూయిష్ట బ్రష్‌లు

D. లోపాభూయిష్ట స్టార్టింగ్ రిలే

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in

**Q74** Part B (Mechanic Diesel)

హైడ్రాలిక్ సిస్టంలో దిశా నియంత్రక వాల్వ్ యొక్క ప్రధాన విధి ఏమిటి?

A. ఫ్లూయిడ్ ప్రవాహ మార్గాన్ని నియంత్రించడం ✓

B. సిస్టం పీడనాన్ని నియంత్రించడం

C. ఫ్లూయిడ్ నుండి కలుషితాలను ఫిల్టర్ చేయడం

D. ఫ్లూయిడ్ ఉష్ణోగ్రతను సర్దుబాటు చేయడం

**Q75** Part B (Mechanic Diesel)

పటంలో చూపిన 'డ్రాయింగ్ బోర్డు యొక్క షార్టర్(పొట్టి) ఎడ్జ్'ల వద్ద 'X'తో గుర్తించబడిన భాగం పేరు ఏమిటి?




DRAWING BOARD

A. బ్యాటెన్‌లు(Battens)

B. డ్రాయింగ్ పిన్(Drawing pin)

C. ఎబోనీ ఎడ్జ్(Ebony edge) ✓

D. వుడెన్ స్ట్రిప్‌లు(Wooden Strips)

Blackbook

Blackbook Vocabulary — Now in the App! ▶ Download Now on Google Play

generated by rank.qmaths.in